ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

నయీంనగర్, మార్చి 21 : స్వశక్తితో స్వయం ఉపాధి పొందుతూ మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఉషా ఇంటర్నేషనల్ డిప్యూటీ మేనేజర్ రాజ్‌కుమార్ అన్నారు. రాంనగర్‌లో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ పేద మహిళలకు ఉపాధి పెంపొందించేందుకు ఉషా ఇంటర్నేషనల్ వారు టైలరింగ్‌లో మెళకువలు, కుట్టు మిషన్ రిపేరింగ్ నేర్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ పల్లెపాడు దామోదర్, కవిరాజ్, సతీశ్, రవీందర్, మంజుల, ఉషా, అనిత, లావణ్య, విమల, అరుణ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం.. ఒకరి అరెస్టు

భీమదేవరపల్లి, మార్చి 21 : మండలంలోని ముల్కనూరు వడ్డెర కాలనీలో గురువారం వల్లెపు రాజయ్య నుంచి నాలుగు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపారు. అలాగే వారం క్రితం గుడుంబా అమ్ముతూ పట్టుబడిన గొల్లెన రజితను రిమాండ్ కు తరలించామని చెప్పారు. ఎక్సైజ్ ఎస్సై తిరుపతి, ఖలీల్ కోటి, లాలయ్య, వీరమల్లు, రషీద్, అయోబు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

ముస్తాబైన లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, స్వామివారు

కమనీయం.. లక్ష్మీనరసింహుడి కల్యాణం

గీసుగొండ, మార్చి 21 : భూనీలాదేవి సమేత లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ వేడుక గురువారం రాత్రి వైభవంగా జరిగింది. అర్చకుడు కాండూరి రామాచార్యుల ఆధ్వర్యంలో నిత్యహోమం, ధ్వజారోహణం, భేరిపూజ నిర్వహణ అనంతరం భక్తుల కోలాహలం నడుమ భూనీలాదేవి సమేత లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై గుట్ట చుట్టూ ఊరేగించారు. అనంతరం కల్యాణ మండపంలో కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో శేషగిరి, ఎంపీపీ భీమగాని సౌజన్య, ఆలయ ట్రస్టు ఫౌండర్ చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

సంగెం, మార్చి 21 : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లావుడ్యా నరేశ్ తెలిపారు. సంగెం పెట్రోల్ పంపునకు ఎదురుగా ఉన్న డబ్బాలో చిర్ర ఆనంద్ అధిక రేటుతో మద్యం విక్రయిస్తున్నాడు. బుధవారం రాత్రి మద్యం విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. రూ 3,650 విలువైన మద్యం స్వాధీనం చేసుకుని ఆనంద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కాజీపేటలో చోరీ నిందితుడి అరెస్ట్

కాజీపేట, మార్చి 21: కాజీపేట పట్టణంలో పలువురు చిరు వ్యాపారుల దృష్టి మరల్చి నగదును దొంగిలించిన నిందితుడిని పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 19న పట్టణంలోని ఓ దుకాణం నిర్వాహకుడి దృష్టి మరల్చి గల్లా పెట్టెలోని రూ.1,250 అపహరించుకు పోయాడు. ఇదంతా సీసీ టీవీ ఫుటేజీలో రికార్డు అయినట్లు పీఎస్‌లో సదరు నిర్వాహకుడు గొర్రె నాగరాజు ఫిర్యాదు చేశాడు. ఈ నెల 20న కడిపికొండ ఆర్వోబీ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా నిందితుడు పోలీసులను చూసి బైక్‌పై పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నారు. విచారించగా తన పేరు సయ్యద్ యాకూబ్ మోహినుద్దీన్ ఖాద్రీ అని వరంగల్‌లోని పుప్పాలగుట్టలో నివసిస్తున్నట్లు చెప్పాడు. ఇంటి వద్ద కిరాణం దుకాణం ఉన్నదని, అందులో వచ్చే డబ్బులు కుటుంబ పోషణకు సరిపోక పోవడంతో మెయిన్ రోడ్డు పక్కనున్న కిరాణా షాపులు, పండ్ల దుకాణాలు, కూరగాయల షాపుల్లో గల్లా పెట్టెల్లోని డబ్బులను దొంగిలిస్తున్నట్లు చెప్పాడు. 2013లో పర్వతిగిరి, 2021లో హన్మకొండలో దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చినట్లు ఒప్పుకున్నాడు. జనవరిలో ఫాతిమానగర్‌లోని కూరగాయల దుకాణంలోని వ్యాపారి దృష్టి మరల్చి గల్లా పెట్టెలోని రూ.20 వేల దొంగిలించి మోటర్ సైకిల్‌ను కొనుగోలు చేశానని, దాని ఈఎంఐ కట్టడం కోసం రెండు రోజుల క్రితం జూబ్లీ మార్కెట్, బాపూజీనగర్‌లో తిరుగుతుండగా పండ్ల దుకాణంలో వృద్ధుడు కనిపించడంతో అతడి దృష్టి మరల్చి గల్లా పెట్టెలోని డబ్బులను దొంగిలించి, పారిపోయినట్లు చెప్పాడు. మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసి, రిమాండ్ తరలించామన్నారు. కేసును ఛేదించిన సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై శివ కృష్ణ, కానిస్టేబుళ్లు భాస్కర్, విష్ణును కాజీపేట ఏసీపీ తిరుమలరావు అభినందించారు.

గవర్నర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ సభ్యులు

హనుమకొండ, మార్చి 21 : తెలంగాణ గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు సీపీ రాధాకృష్ణన్‌ను హైదరాబాద్‌లోని రాజభవన్‌లో హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాస్‌రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా, ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్‌రావు పాల్గొన్నారు.

నిత్యం తాగునీరు సరఫరా చేయాలి

ఇంజినీర్లతో సమీక్ష నిర్వహిస్తున్న గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

- జీడబ్ల్యూఎంసీ పరిధిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేయాలి
- గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, మార్చి 21 : గ్రేటర్ కార్పొరేషన్‌లో సమర్థవంతంగా తాగునీటి సరఫరా చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గురువారం కార్పొరేషన్‌లో తాగునీటి సరఫరాపై ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌ల వారీగా తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించాలన్నారు. ప్రతి డివిజన్‌లో తాగునీటి సరఫరాపై సూక్ష్మ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నగరంలోని చేతి పంపుల వివరాలు, అందులో ఎన్ని పని చేస్తున్నాయో వివరిస్తూ రెండు రోజుల్లో నివేదిక అందించాలని ఆదేశించారు. పని చేయని చేతి పంపులకు మరమ్మతు చేయాలన్నారు. తాగునీటి ఎద్దడి ఉండే ప్రాంతాల్లోని వాల్వ్‌లను పరిశీలించాలని సూచించారు. సమావేశంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు శ్రీనివాస్, రాజయ్య, డీఈ రవికుమార్, సంతోష్‌బాబు, సారంగం, కృష్ణమూర్తి, రంగారావు, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం

హనుమకొండ, మార్చి 21 : కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా, ఎంసీఎంసీ, సెంటర్‌ను గురువారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. సెంటర్లలో విధులు నిర్వర్తించే సిబ్బంది, ఏర్పాట్లపై సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జీవీ భాను ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. కంట్రోల్ రూంను పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయని సంబంధిత అధికారులను అడిగారు.

చెక్‌పోస్టు తనిఖీ

ములుగు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన స్టాటిస్టికల్ సర్వేలైన్స్ టీం (ఎస్ఎస్‌టీ) చెక్ పోస్టును కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల నియమ నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల తనిఖీ, చెక్ పోస్ట్ రికార్డులను పరిశీలించారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

నయీంనగర్ : నయీంనగర్‌లోని తేజస్వీ హైస్కూల్, భీమారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు.

కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

ఎర్త్ అవర్‌లో భాగస్వామ్యం కావాలి

అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

హనుమకొండ : ఎర్త్ అవర్‌లో భాగస్వామ్యమై పర్యావరణాన్ని కాపాడుదామని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా పిలుపునిచ్చారు. మార్చి 23న ప్రపంచ ఎర్త్ అవర్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో హంటర్ రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్‌లో నిర్వహించనున్న ప్రచార కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్లను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'గ్లోబల్ వార్మింగ్' కారణంగా భూమిపై జీవరాశి ఉనికి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. 23న రాత్రి 8.30గంటల నుంచి 9.30గంటల వరకు విద్యుత్ పరికరాలను ఆఫ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో రీజినల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ రాకేశ్, వెంకటేశ్వర్‌రావు, కీర్తి వివేక్, అభినవ్ కాంబ్లే, దీపిక, రామూనాయక్ పాల్గొన్నారు.

మందులను అందిస్తున్న వెంకటనారాయణ

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎల్కతుర్తి, మార్చి 21 : జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక పశువైద్య శిబిరాల్లో పశువులకు టీకాలు వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటనారాయణ సూచించారు. మండలంలోని జీల్గుల, జగన్నాథపూర్ గ్రామాల్లో పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 350 పశువులకు గర్భకోశ, గాలికుంటు సంబంధిత పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. పశు వైద్యాధికారులు దీపిక, అర్చన, కళాశాల అధ్యాపకులు ఉషారాణి, సురేశ్, విజయలక్ష్మి, ఆనంద్, అమృత్, సంపత్, వంశీకృష్ణ, శ్రీనివాస్, రమ్య, విజయ, భాస్కర్, రాజశ్రీ, అనూష, ప్రీతి, రాజేశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

శాయంపేట, మార్చి 21 : మండలంలోని పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. మైలారం, కాట్రపల్లి, పత్తిపాక, గట్లకనిపర్తి గ్రామాల పరిధిలో సాయంత్రం 4నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కాంగ్రెస్ రైతు సంక్షేమ ప్రభుత్వం

డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

మడికొండ, మార్చి 21: కాంగ్రెస్ రైతు సంక్షేమ ప్రభుత్వమని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. కాజీపేట మీడియా పాయింట్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సుంచు చంద్రయ్య, తొట్ల రాజుయాదవ్, గంగుల శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం కోటేశ్వర్, బోయిని కుమార్, మద్దెల శోభ, సందెల విజయ్, కాసర్ల నగేశ్, పైడిపాల రఘుచందర్, కుర్ర మోహన్ పాల్గొన్నారు.

సంగెం ఎంపీపీపై అవిశ్వాసానికి రంగం సిద్ధం

హైదరాబాద్‌లో 11 మంది ఎంపీటీసీలు మకాం

సంగెం, మార్చి 21 : ఎంపీపీ కందకట్ల కళావతిపై అవిశ్వాసం పెట్టడానికి రంగం సిద్ధమైంది. మండలంలో 14 మంది ఎంపీటీసీలకు 12 మంది బీఆర్ఎస్ పార్టీ వారు కాగా, ఇద్దరు కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. కాగా, ఎంపీపీ కళావతి, ఆమె భర్త నరహరి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సమాచారం. దీంతో 11 మంది బీఆర్ఎస్ ఎంపీటీసీలు గురువారం హైదరాబాద్‌కు వెళ్లి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కలిశారు. బీఆర్ఎస్ పార్టీకి నమ్మకద్రోహం చేసి అధికార దాహంతో ఎంపీపీ దంపతులు పార్టీ మారుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీపీపై శుక్రవారం అవిశ్వాస తీర్మానం పెడుతామని ఎంపీటీసీలు తెలిపారు. పల్లార్‌గూడ ఎంపీటీసీ గుగులోత్ వీరమ్మను ఎంపీపీగా ఎన్నుకుంటామని చెప్పారు.

సోమాజిగూడ యశోదలో ఆధునిక చికిత్సలు

- రోబోటిక్‌తో 400కు పైగా సర్జరీలు
- డాక్టర్ సునీల్ దాచేపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సునీల్

హనుమకొండ చౌరస్తా, మార్చి 21 : హైదరాబాద్ సోమాజిగూడ యశోదలో ఆధునిక పద్ధతిలో విజయవంతంగా మోకాళ్ల మార్పిడీ, రోబోటిక్‌తో 400కు పైగా సర్జరీలు చేసినట్లు ఆ హాస్పిటల్ సీనియర్ ఆర్థోపెడిక్, రోబోటిక్ జాయింట్స్ రిప్లేస్‌మెంట్ అండ్ కీహోల్ సర్జన్ సునీల్ దాచేపల్లి తెలిపారు. గురువారం హనుమకొండ అశోకా హోటల్‌లో ఆయన మాట్లాడుతూ.. గాంధీ మెడికల్ కాలేజీలో చదువు అభ్యసించిన తర్వాత 10 సంవత్సరాలు లండన్‌లో అత్యాధునిక పద్ధతుల ద్వారా శిక్షణ తీసుకుని 2014 నుంచి యశోదలో రోబోటిక్ జాయింట్ రిప్లేస్‌మెంట్ అనే అత్యాధునిక పద్ధతి ద్వారా పేషెంట్లకు చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు అన్ని రకాల ఆపరేషన్స్ కలిపి 15 వేలకు పైగా చేశానన్నారు. ఇందులో 400 ప్లస్ రోబోటిక్ సర్జరీలు చేసినట్లు, సేవలను గుర్తించి వైటింగ్‌టన్ హాస్పిటల్(మాంచెస్టర్-యూకే) 6 నెలల క్రితం తనకు స్వర్ణపతకం అందించినట్లు సునీల్ తెలిపారు.

నీరుకుళ్లలో ఆడ శిశువుకు ఘనస్వాగతం

ఆడ శిశువుకు స్వాగతం పలుకుతున్న అంగన్‌వాడీ టీచర్లు

ఆత్మకూరు, మార్చి 21 : నవజాత ఆడ శిశువుకు ఐసీడీఎస్ అధికారులు, టీచర్లు గురువారం నీరుకుళ్ల గ్రామంలో ఘన స్వాగతం పలికారు. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన అర్షం రాజేందర్ - లిమ దంపతులు, అర్షం వరుణ్‌గాంధీ-సరిత దంపతులకు ఆడ పిల్లలు పుట్టారు. కాగా, తమ ఇంట మహాలక్ష్మి జన్మించిందని ఆ దంపతులు సంబురపడిపోతూ స్వాగత కార్యక్రమం నిర్వహించాలని ఐసీడీఎస్ అధికారులను కోరారు. దీంతో పరకాల, ఆత్మకూరు సెక్టార్ల అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు, జిల్లా మహిళా సాధికారిత హబ్ సిబ్బంది గ్రామానికి చేరుకుని నవజాత శిశువులకు ఘన స్వాగతం పలికారు. సూపర్‌వైజర్ పద్మావతి పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

హనుమకొండ, మార్చి 21 : తలసేమియా బాధితుల కోసం గాజుల రాఘవ కృష్ణ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్‌లో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. హనుమకొండ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. రెడ్ క్రాస్ జీవితకాల సభ్యుడు రడం కృష్ణమూర్తి, రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ తహర్ మసూద్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

వర్ధన్నపేట, మార్చి 21: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై పోలీసులు, ఎన్నికల అధికారులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఏసీపీ తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు హైవేపై నాకాబందీ నిర్వహిస్తున్నారు. గురువారం ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

వర్ధన్నపేట, మార్చి 21: త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎంపీడీవో శ్రీమతి వెంకటరమణ కోరారు. స్వీప్-2024 కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఐకేపీ భవనంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటుహక్కు ప్రాధాన్యాన్ని తెలియజేశారు.

మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

కాశీబుగ్గ, మార్చి 21: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవు ప్రకటించినట్లు కార్యదర్శి క్యారం సంగయ్య తెలిపారు. శనివారం యార్డు బంద్, ఆదివారం వారాంతపు సెలవు, 25న హోలీని పురస్కరించుకొని సెలవు ఇస్తున్నట్లు తెలిపారు. మంగళవారం నుంచి యథావిధిగా క్రయ విక్రయాలు జరుగుతాయన్నారు.

అడవి పందులను వేటాడి చంపుతున్న వేటగాళ్లు

కిలో మాంసం రూ.800 చొప్పున అమ్మకాలు

శాయంపేట, మార్చి 21 : మండలంలో అడవి పందులను వేటాడి చంపి కిలో రూ.800 చొప్పున అమ్ముతున్నట్లు ఓరుగల్లు వైల్డ్ లైఫ్ జిల్లా కమిటీ సభ్యుడు మారేపల్లి సునీల్ గురువారం తెలిపారు. వేటగాళ్లు విద్యుత్ తీగలు, ఉచ్చులు బిగిస్తూ వన్య ప్రాణులను చంపి మాంసాన్ని విక్రయిస్తున్నారన్నారు. రెండు రోజుల క్రితం పత్తిపాక పరిధిలో అడవి పందుల మాంసం విక్రయించారని, ఈ విషయాన్ని ఎఫ్ఆర్‌వో, ఎఫ్‌బీవోకు తెలిపినా స్పందించలేదన్నారు. వాళ్లను పట్టుకునేందుకు ప్రయత్నించగా పరారైనట్లు చెప్పారు. ఓరుగల్లు వైల్డ్ లైఫ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కార్యదర్శి శ్యాంసుందర్, పర్యావరణ పరిరక్షణ వేదిక అధ్యక్షుడు పురుషోత్తం అటవీ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ భీమానాయక్ స్పందించి వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.

అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు

- గర్భిణులకు తగిన సేవలందించాలి
- వరంగల్ డీఎంహెచ్‌వో వెంకటరమణ

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

గిర్మాజీపేట, మార్చి 21: ప్రైవేట్ దవాఖానల యాజమాన్యాలు అనవసరమైన అబార్షన్లు, సీ సెక్షన్ ఆపరేషన్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో జిల్లాలోని వైద్యాధికారులు, పల్లె దవాఖానల వైద్యులతో సమీక్షించారు. మాతా శిశు సంరక్షణలో భాగంగా ప్రతి గర్భిణి వివరాలు నమోదు చేసి, వారికి మూడు రకాల పరీక్షలను ఉచితంగా చేయాలన్నారు. ధనుర్వాత టీకా, ఐరన్ ఫోలిక్‌యాసిడ్ మాత్రలు, వివిధ రకాల పరీక్షలు నిర్వహించి తగిన సేవలందించాలన్నారు. గర్భిణులకు అవగాహన కల్పించి ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు చేయించుకునేలా చూడాలన్నారు. అడిషనల్ డీఎంహెచ్‌వో సుధార్‌సింగ్ మాట్లాడుతూ టీబీ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో గోపాల్‌రావు, ఇమ్యూనైజేషన్ అధికారి ప్రకాశ్, సైకియాట్రిస్ట్ భరత్, డెమో అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★BS ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీలో పనిచేయుటకు చురుకైన రిసెప్షనిస్ట్, బిజినెస్ డెవలపర్స్, అసిస్టెంట్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ (స్త్రీలు/పురుషులు) అర్జెంటుగా కావలెను. VRS వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వబడును. Cell: 7799777394
NTW-321499

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ।। AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

ఉచిత వైద్య శిబిరం

★మార్చి 22, 23 శుక్ర, శనివారం ఉచితంగా డెంటల్ OP చూడబడును. ఉచితంగా డెంటల్ మందులు ఇవ్వబడును. యోగనంద హాస్పిటల్, DLR గార్డెన్ ప్రక్కన, ములుగు. సెల్: 7901234546.
NTW-322934

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, అధికారులు

ఓటు హక్కుపై చైతన్య పరచాలి

ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా

హనుమకొండ, మార్చి 21 : ప్రతి ఓటరు ఎన్నికల్లో ఓటు వేసేలా చైతన్యపరచాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో స్వీప్ కార్యక్రమంలో భాగంగా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, అపార్ట్‌మెంట్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఓటరు చైతన్య కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి, స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీరమాకాంత్ పాల్గొన్నారు.

డ్రైవర్, కండక్టర్‌ను కొట్టిన వ్యక్తి అరెస్ట్

ఆత్మకూరు, మార్చి 21 : ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామ శివారులో ఈ నెల 18న బస్సు డ్రైవర్, కండక్టర్‌ను కొట్టిన ప్రయాణికుడు చంద రాజును పోలీసులు గురువారం అరెస్టు చేశారు. అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై రాజేశ్‌రెడ్డి తెలిపారు.

వరంగల్‌లో వ్యక్తి అదృశ్యం

దయాకర్

పోచమ్మమైదాన్, మార్చి 21: వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ నెల 20న జయదయాకర్ ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ తెలిసిన వారు 8712685091 సెల్ నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

100 మంది కూలీలతో ఉపాధి పనులు జరగాలి

శాయంపేట, మార్చి 21 : జిల్లాలోని ప్రతి గ్రామంలో తప్పనిసరిగా ఉపాధి హామీ పనులకు 100 మందికి తక్కువ లేకుండా కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగపద్మజ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఉపాధి హామీ పనులు, నర్సరీలపై కార్యదర్శులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది సహకారంతో మండలాన్ని ఉపాధి హామీ పనుల్లో పురోగతిలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కూలీలు నిర్దేశించిన కొలతల ప్రకారం పని చేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఫణిచంద్ర, ఏపీవో అనిత, ఈసీ రమేశ్ పాల్గొన్నారు.

పేద పద్మశాలీ విద్యార్థులకు ఆర్థికసాయం

విద్యార్థికి ఆర్థిక సాయం అందిస్తున్న పద్మశాలీ ఉద్యోగులు

వరంగల్, మార్చి 21 : తెలంగాణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో పేద పద్మశాలీ విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారు. గురువారం నేత భవన్‌లో కమలాపూర్ పట్టణానికి చెందిన గోడసు కార్తీక్‌కు ఎంఎల్‌టి మొదటి సంవత్సరం ఫీజు రూ.35 వేలతో పాటు ఖర్చుల కోసం మరో రూ.5వేలు అందజేశారు. గ్రూప్ -1,2 పరీక్షలకు సమాయత్తమవుతున్న పరకాల పట్టణానికి చెందిన మేరుగు జ్యోతికి రూ. 40 వేలను పద్మశాలీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు అందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కోడం రవి ప్రకాశ్, సంఘం ప్రతినిధులు మార్గం ధర్మదేవ్, కుసుమ సత్యనారాయణ, తాటి దామోదర్, పిట్ట ఉమాదేవి, గుర్రపు రాజమౌళి, సిరిమల్ల లింగమూర్తి, చింతకింది శ